APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 16 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 283 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి 2 లో..



స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన 2 లో..

# ఎలా?

- ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?
- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ







**న్యూఢిల్లీ, నీలగిరివార్త:** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియా పరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి

మిగతా 2వ పేజీలో..

# ఎట్లున్నదో అట్లనే!

**న్యూఢిల్లీ, నీలగిరివార్త:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల

- కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి
- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి

మిగతా 2వ పేజీలో..



## పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

కళ్లకు గంతలు కట్టి మాటలతో హింస



**న్యూఢిల్లీ :** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని

మిగతా 2వ పేజీలో..

## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కాళేశ్వరం వద్ద సిఎం, మంత్రుల పుణ్యస్నానం
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**కాళేశ్వరం - నీలగిరివార్త :** కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది.



బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాల్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో

మిగతా 2వ పేజీలో..

## సీఎం పర్యటనలో ప్రోటో కాల్ రగడ

- సరస్వతీ పుష్కరాల్లో ఉద్రిక్త పరిస్థితి
- ఎంపీ గడ్డం వంశిని అవమానించారని నినాదాలు, పోలీసుల జోక్యం.
- ఫ్లెక్సీలో పెద్దపెల్లి ఎంపీ దళితుడని ఫోటో పెట్టలేదని ఆందోళన

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త :** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ ఫోటో పెట్టలేదని, దళిత ఎంపీ అని జిల్లా అధికార యంత్రాంగం చిన్నచూపు చూశారని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు నిరసన వ్యక్తం చేశారు. గురువారం సరస్వతి ఘాట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరమే అక్కడికి చేరుకున్న చెన్నూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కార్యకర్తలను చెదరగొట్టి అక్కడి నుండి తరలించారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి చెల్లింపులెప్పుడు?

- సీఎం రేవంత్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ నిలదీత.
- కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ప్రభుత్వం
- మీ నిర్వాకంతో అనేక విద్యాసంస్థలు మూతపడుతున్నాయి
- ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు
- విద్యార్థులు, కళాశాల యాజమాన్యం మధ్య వాగ్వివాదాలు

**ప్రత్యేకప్రతినిధి, నీలగిరివార్త :** మీ నిర్వాకంతో అనేక విద్యాసంస్థలు మూతపడుతున్నాయి ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలకు మోక్షం ఎప్పుడుఇప్పటికే రూ 8 వేల కోట్లకు పైగా చేరాయిఫీజలు చెల్లింపు జరగగా విద్యార్థులు, అధ్యాపకులు రోడ్డు పడుతున్నారు అసెంబ్లీ ఇచ్చిన హామీ కూడా అమలు చేయలేరా? తక్షణం బకాయిలు చెల్లించాలంటూ రేవంత్ కు బండి సంజయ్ లేఖ రాశారు విద్యాసంస్థల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

మిగతా 2వ పేజీలో..



## హుస్నాబాద్, సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్

రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించా: బండి

హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ కోసం గత నెల 15న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ను కలిశానని వివరించారు. 2 లో..



## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా

- కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
- సబితమ్మకు ఇప్పడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
- మండిపడ్డ మంత్రి సీతక్క

**ములుగు :** మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వ పనితీరుపై కాడి ఎత్తేసిన తెలంగాణ మంత్రులు?

- ప్రభుత్వ వ్యతిరేకతను రేవంత్‌పై నెట్టేసే ఆలోచన?
- మళ్లీ పార్టీ అధికారంలోకి రావడంపై సందేహాత్మక చర్చలు?
- గ్రౌండ్‌లెవల్లో ప్రభుత్వంపై క్రమంగా పెరుగుతున్న వ్యతిరేకత?
- దీపం ఉండగానే ఇల్లుచక్కదిద్దుకునే పనితో ప్రజాప్రతినిధులు?
- ప్రభుత్వం వచ్చినా రాకున్నా తాము గెలిస్తే చాలన్న భావన?
- ప్రభుత్వ కార్యక్రమాలు పట్టని తీరు? ప్రజల కష్టాలు వినేందుకు అనాసక్తి?
- రైతుల కళ్లాల్లో గుట్టలు గుట్టలుగా పేరుకు పోయిన ధాన్యం?
- ఎండ తీవ్రతకు తట్టుకోలేని దుస్థితి లో రైతుల మరణాలు?
- ధాన్యంకళ్లాల్ని మానిటర్ చేసే దిక్కు లేని పరిస్థితి?
- నేరుగా వెళితే రైతులు ప్రశ్నిస్తారని ప్రజాప్రతినిధుల భయం?
- రాజకీయ పరిశీలకుల్లో ప్రభుత్వ పనితీరుపై ఆసక్తికర చర్చలు?



**చెన్నూరి అన్వేషి- ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త :** గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యే లు, ఇతర ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వెళ్లి అధికారులను పరుగులు పెట్టించే వారని అంటున్న నేపథ్యం. ఇప్పుడా పరిస్థితి లేక పోవడం వల్లనే అతి త్వరగా కాంగ్రెస్‌పై వ్యతిరేతక వస్తుందన్న తీవ్రస్థాయిలో చర్చకూడా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రౌండ్ లెవల్‌లో వ్యతిరేకత మొదలవుతున్నదనే సంకేతాలు క్రమక్రమంగా కనిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల నాటికి ఇది ఏ స్థాయికి వెళుతుందనేది ఇప్పుడే ఊహించలేని పరిస్థితి ఉన్నది. కానీ కీలకమైన ఇటువంటి సందర్భాల్లో ప్రజలను ఒప్పించి, మెప్పించి, వ్యతిరేకతను దూరం చేసే ప్రయత్నాల్లో ఉండాల్సిన మంత్రులు. తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుగురింవహి. అభిప్రాయాలు రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తే అది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధించిన విషయమేకానీ తమది కాదనే ధోరణి మంత్రుల్లో కనిపిస్తున్నదని రాష్ట్ర రాజకీయాలను దగ్గరి నుంచి పరిశీలిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఒకరు అభిప్రాయపడ్డారు. పథకాల అమలు సరిగ్గా లేకపోయినా, వ్యతిరేకత వచ్చినా అది రేవంత్ తప్పు కిందకే వస్తుందన్న తీరులో ఉన్నారని అన్నారు.ప్రజా వ్యతిరేకత ను రేవంత్‌పైనే మోపి, అధిష్ఠానానికి ఫిర్యాదుచేసి, చేతులు దులుపుకొంటే సరిపోతుందన్న తీరుగా ఒకరిద్దరు మంత్రులున్నట్లు చర్చ జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చినా రాకపోయినా తాముమాత్రం గెలిస్తేచాలన్న తీరులో మంత్రుల వ్యవహారం ఉన్నదని రాజకీయ పరిశీలకుడొకరు అన్నారు. మొత్తంగా మంత్రులు తమనియోజక వర్గాలకే పరిమితమయ్యారన్న చర్చ గాంధీభవన్ వర్గాల్లో కూడా వినిపిస్తున్నది.

**నియోజకవర్గాలకే కొందరుమంత్రులు పరిమితం!**

కొంతమంది మంత్రులు తమజిల్లాలో ఉన్న నియోజకవర్గాలే కాకుండా కనీసం పక్కన నియోజకవర్గాన్ని సైతం పట్టించుకోవడం లేదని అంటున్నారు. సొంత జిల్లా మంత్రి అనే భావనతో నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం వెళితే మంజూరు కావడం లేదని, దీంతో నియోజకవర్గంలో ప్రజలకు ముఖం చూపించుకోలేని స్థితి ఉన్నదని ఒక ఎమ్మెల్యే తన సన్నిహిత వర్గాలతో వాపోయినట్టు తెలిసింది. దీంతో మొత్తంగా మంత్రులు కాడి ఎత్తేశారా? అన్న సందేహాలు కలుగుతున్నాయని కొందరు

మిగతా 2వ పేజీలో..

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

- ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం
- సరిహద్దు ప్రాంతాల్లో బలగాల నిరంతర గస్తీ
- ఉగ్రవాద స్థావరాల కోసం అన్వేషణ

2 లో..

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

- ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి
- మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు

2 లో..

నీలగిరి వార్త

శుక్రవారం
16-05-2025

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ స్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శత్రువులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. -టె-ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.

# స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

- కనిష్ట ధర 12..గరిష్ట ధర 75కు పెంపు
- 17వ తేదీనుంచి అమల్లోకి వస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్ :**

మెట్రో రైలు ప్రయాణించే ప్రయాణికులకు ధరలవాత మొదలయ్యింది. ధరలను పెంచుతూ.. నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టు-కుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ- సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అయినా మెట్రోలో ప్రయాణించందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు.



# ఎలా?

మొదటి పేజీ తరువాయి

పార్దివాలా,జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం

**శ్రీనగర్ :**

జమ్మూకశ్మీర్ అవంతిపోరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు,ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు- ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు- సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపోరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది. రెండు రోజుల క్రితం కూడా షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ కెల్లార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు హతమవడంతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేస్తున్నారు. అంతేకాకుండా మందుగుండు సామాగ్రిని కూడా భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టు-కోవాలనే సంకల్పంతో భద్రతాబలగాలు ముందుకు సాగుతున్నాయి.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి చెల్లింపులెప్పుడు?

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. పేరుకుపోయిన ఎనిమిది వేల కోట్ల బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. మీ నిర్వాకంతో ఇటు విద్యార్థులు, ఆటు అధ్యాపక సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ వాపోయారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు.ఫీజు రీయంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కళాశాలలు మూతపడుతున్నాయి.ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటల్ని విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.ఈ విద్యాసంవత్సరం నుండే బకాయిలను నిర్ణీతవ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును, కళాశాల ల మనుగడను దృష్టిలో పెట్టుకుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

# ఎట్లున్నదో అట్లనే!

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

# ప్రభుత్వ పనితీరుపై కాడి ఎత్తేసిన తెలంగాణ మంత్రులు?

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

**ప్రజల ఇబ్బందులు తెలుసుకొనే బాధ్యత ఎమ్మెల్యేలది కాదా?**

మంత్రులు కానీ, సీఎం రేవంత్ రెడ్డి కానీ క్షేత్రస్థాయిలోప్రజల ఇబ్బందుల్ని ఇబ్బందులను తెలుసుకోవడంలో విఫలమవుతున్నారన్న అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఇచ్చే లెక్కలనే పట్టుకొని మాట్లాడుతున్నారని అంటున్నారు. మే 14వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 2022-23 రబీలో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే 2023-24 రబీలో 29.88 లక్షల మెట్రిక్ టన్నులు, 2024-25 రబీలో 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు వెల్లడించారు. వాస్తవానికి ప్రతిఏటా ధాన్యంఉత్పత్తి సహజంగానే పెరుగుతున్నది. ప్రజలకు కావాల్సింది ఈ లెక్కలు కాదు కదా! ఇప్పటికీ రోడ్లపై,కల్లాల్లో ధాన్యం ఉన్న మాట వాస్తవం కాదా? కల్లాలపైనే రైతులు వడదెబ్బలకు నేలకు ఒరుగుతున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నలు వెల్లువెత్తుతున్న పరిస్థితి కొనసాగుతోంది.మంత్రులు కానీ,స్థానిక ఎమ్మెల్యేలు కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి మానిటరింగ్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రముఖ రాజకీయ పరిశీలకుడొకరు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళితే రైతులు అడ్డుకుంటారన్న భయం ఎందుకు? వారికి సమాధానం ఎందుకు చెప్పలేక పోతున్నారన్న చర్చ కూడా రాజకీయ పరిశీలకుల్లో జరుగుతోంది.

# నాంపల్లి వద్ద రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్ :** నగరంలోని నాంపల్లిలో దారుణం చోటు-చేసుకుంది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. చాంద్రాయణగుట్టకు చెందిన అయాన్ ఖురేషీ ఓ కేసు నిమిత్తం నాంపల్లి కోర్టుకు వచ్చాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా ఐదుగురు దుండగులు ఆయన్ను వెంబడించారు. క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తొలుత బ్యాట్‌తో దాడి చేశారు. అనంతరం కత్తులతో గొంతు కోసి పొట్టలో పొడిచి చంపారు. హత్యకు ఉపయోగించిన బ్యాట్, కత్తులను ఘటనాస్థలంలోనే వదిలి పరారయ్యారు. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. స్థానికులు బయాందోళనలకు గురయ్యారు.

# అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా

మొదటి పేజీ తరువాయి

దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్దాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

# వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

- ముంబై, హైదరాబాద్‌లలో ఇడి సోదాలు
- భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

# కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

- ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి
- మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ :**



సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది.ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇది -స్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగాన్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

# పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

మొదటి పేజీ తరువాయి

ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు- కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్భంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు- భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

# హుస్నాబాద్, సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్

రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించా: బండి

**హైదరాబాద్ :** సైనిక్ స్కూల్ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ కోసం గత నెల 15న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ను కలిశానని వివరించారు. ఈ సంద్భరంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటు- కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారన్నారు. తన విజ్ఞప్తికి రాజ్‌నాథ్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు. దీనిపై రాజకీయం చేయడం తగదని బండి హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసిరావాలని కోరుతున్నామన్నారు.

# సౌదీలో తెలంగాణ వాసి మృతి

**సూర్యాపేట :** సౌదీ అరేబియాలో కోదాడకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షేక్ తాజుద్దీన్ సౌదీలో పదేళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని సౌదీ పోలీసులు ఆలస్యంగా తాజుద్దీన్ కుటు-ంబసభ్యులకు తెలియజేశారు. సౌదీలో కపిల్ అనే వ్యక్తితో తాజుద్దీన్‌కు కొద్ది రోజులుగా గొడవలున్నాయని, అతడే కాల్చి చంపి ఉంటాడని కుటు-ంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని కోదాడకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# సీనియర్ జర్నలిస్ట్ వరాల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మే 15:
మెదక్ పట్టణములోని జర్నలిస్ట్ కాలనీలో సీనియర్ పాత్రికేయులు వరాల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎం లావణ్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్ట్ శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడం సంతోషంగా వుందని అభినందించారు. జర్నలిస్ట్ వరాల శ్రీకాంత్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షు రాలు యం.లావణ్యరెడ్డి,బిఆర్ఎస్.పార్టీ మెదక్ పట్టణ అధ్యక్షుడు మామిళ్ళ ఆంజనేయులు,హవేలీ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ ఎంపిటిసి సిద్ధిరాములుతో పాటు పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పు గూడెం ఆలయంలో స్వాములతో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి





నీలగిరి వార్త:-
తూర్పు గూడెం తులసి మఠం ఆంజనేయస్వామి ఆలయంలో ఆలేరు మండలం 25 దీక్ష భక్తులు హనుమాన్ దీక్ష గురు స్వామి నరేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ పూజారి సురేష్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి ఆంజనేయస్వామి లోక కళ్యాణార్థం ప్రసాదం మంత్రాలయ రాఘవేంద్ర స్వామి వైశాఖ పౌర్ణమి సందర్భంగా పరిమళ ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష సేవ సమితి తూర్పు గూడెం సభ్యులు తండ మల్లేష్ లగ్గాని మురళి అన్నం సిద్దులు ఏదుల నరసింహులు లగ్గాని రవికుమార్ దూడల నరేష్ బండి మధు దూడల అరవింద్ తండా సాయి తేజ్ తూర్పు గూడెం ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్ అనే నినాదం మారు మోగింది మరియు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ప్రచారంలో పాల్గొన్న మండల నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో విస్తృత మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మా నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం .నిన్న జరిగిన వారి మీటింగ్ లో నేను పాల్గొనడం జరిగింది . దానిలో భాగంగా ఈరోజు ధర్మ రెడ్డి గ్రామంలో కార్యకర్తలతో మీటింగ్ లో పెట్టామని అని .ప్రభుత్వ పథకాలైన సన్న బియ్యం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ముఖ్యంగా రైతులకు ధాన్యం ఇచ్చిన వెంటనే ఓటిపి వచ్చి రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని. రైతు రుణమాఫీ, పథకాలను నాగిరెడ్డిపేట మండలంలో ప్రతి గడపగడపకు తీసుకుపోవాలని అందరం సమిష్టిగా కృషి చేద్దామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరం కలిసికట్టుగా శ్రమిద్దామని శ్రీధర్ గౌడ్ తెలియజేయడం జరిగింది. గత దశాబ్దాలుగా నాగిరెడ్డిపేట్ మండలి పట్టించుకున్న నాయకుడే లేడని మన యువ నాయకులు శాసనసభ్యులు మదన్ మోహన్ వచ్చాక నాగిరెడ్డిపేట్ మండలాన్ని ప్రత్యేక యూనిట్గా తీసుకొని ముందుకు తీసుకపోతున్నాడని. దానిలో భాగంగా పోచారం ప్రాజెక్టులు టూరిస్టు హబ్ గా మారుస్తున్నాడని. ప్రత్యేక చొరవ తీసుకొని మెదక్ నుండి రుద్రూర్ వరకు జాతీయ రహదారిని ముందుకు సాగేలా చొరవ తీసుకున్న నాయకుడు మదన్మోహన్ అని శ్రీధర్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

# బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు దయాకర్ ఘనంగా జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండలంలోని అడివి లింగాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ యువజన విభాగం నాయకుడు దయాకర్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న ఫాం వద్ద పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హాజరైనారు.జన్మదినాన్ని పురస్కరించుకొని దయాకర్ కు పూలమాల వేసి శాలువా కప్పి కేక్ ను కోసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు మాజీ మున్సిపల్ సభ్యులు సాయిలు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సతీష్ శ్రవణ్ భరత్ అరవింద్ గౌడ్ బబ్లూ నాగం సురేందర్ నాగరాజు మనోజ్ భరత్ చందు కృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంత ఇంటి కలను నెరవేరిన వేళ



**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండలంగత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్ధ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి.అందులో భాగంగా ఈరోజు తాడ్వాయి మండలం ఎర్రపహడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలియజేయడం జరిగింది. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు.

# ఒక్క రూపాయి జీతం.. కోట్ల విలువైన అభివృద్ధి

**ప్రజాసేవే ధ్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా ముందు సాగుతున్న శాసనసభ్యులు మదన్ మోహన్, వెల్లుట్ల సంతోష్ కుమార్**





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డికి అభివృద్ధి రూపకర్త – ప్రజల మనసు గెలుచుకున్న ప్రజానేత..నీరు, నిధులు, నివాసాలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ప్రగతి బాటలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలకోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న శాసన సభ్యులు మదన్ మోహన్ నేడు ప్రజాహృదయ నాయకుడిగా నిలిచారాని కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఒక్క రూపాయి మత్రామే జీతం తీసుకొని మిగతా మొత్తం ప్రజా సేవకోసమే పరితపిస్తూ ఆయనకు నిత్యవృత్తిగా మారిందని నియోజకవర్గంలో అభివృద్ధి ప్రాధాన్యంగా తీసుకొని, ఇప్పటి వరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారు అని తెలిపారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో ప్రజలకు ఆహ్లాదకరమైన విశ్రాంతికేంద్రం అందించడమే కాకుండా, ప్రజారవాణా మెరుగుదల కోసం బస్ స్టాండ్ నిర్మాణం, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అర్ధాంతరంగా ఆగిపోయిన 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం పాటుపడుతున్నారు అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు పట్టణంలో అర్బన్ పార్క్‌ను ఏర్పాటు చేయడం, ప్రజల ఆఖరి దహన సంస్కారాల కోసం స్మశానవాటిక నిర్మాణాన్ని చేపట్టడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అని తెలిపారు. అతి ముఖ్యంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అమృత్ 2.0 పథకం ద్వారా 35 కోట్ల రూపాయలతో వచ్చే 50 సంవత్సరాలకు సరిపడేలా నీటి సరఫరా పనులను ప్రారంభించడం, ఆయన ముందుచూపు నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి విషయంలో ముందుండే ప్రజా నాయకుడు, శాసనసభ్యులు మదన్ మోహన్ ప్రయత్నాల ఫలితంగా, దీర్ఘకాలంగా నిలిచిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులకు కొత్త ఊపొచ్చింది, గ్రామాల సాగునీటి ఆశలకు మార్గం కల్పించే ఈ ప్యాకేజీ పనులకు 23 కోట్ల రూపాయల నిధులు మంజూరవడమే ఇందుకు సాక్ష్యంగా నిలిచిందన్నారు.ఈ పనుల మళ్లీ ప్రారంభానికి ఎన్నో స్థాయిల్లో ప్రయత్నాలు చేసి, ప్రభుత్వ స్థాయిలో ప్రతి ఫలంగా ఈ నిధులు మంజూరు కావడం మదన్ మోహన్ విశేషమైన కృషికి నిదర్శనం. సాగునీటి తాగునీటి అవసరాలు తీర్చే ఈ ప్రాజెక్టు పునఃప్రారంభం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది. ప్రజల అవసరాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి జీవనాధార మైన నీటిని అందించే దుకు మదన్ మోహన్ గారు చేస్తున్న కృషి అభి నందనీయమైనది తెలి పారు. అభివృద్ధికి ఇది మరో అడుగు అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు.
అత్యధికంగా ఎల్.ఓ.సిలు మరియు సీఎం ఆర్.ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి, అవి లబ్ధిదారుల ఇంటికే స్వయంగా అందించడం ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా సూచిస్తుందని ఈనాటికి ఎల్లారెడ్డి అభివృద్ధికి మరోపేరు మదన్ మోహన్ గారే ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకుంటాయని, ప్రజలు ఆశాభావంతో ఉన్నారు అని అన్నారు.. ఎల్లారెడ్డి అంటే వెనుకబడ్డ ప్రాంతం కాదని వెనుక వేయబడిన ప్రాంతామని అలాంటి ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎంతో అభివృద్ధికి కృషి చేస్తున్నారు అని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో పనులు పెండింగులో వున్నాయి అని వాటిని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషితో పూర్తి చేస్తున్నారు అని వెల్లుట్ల సంతోష్ కుమార్ అన్నారు..

# తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవర్దన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని గుమ్మి.పుల్లయ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత గోవర్ధన్ రాష్ట్ర అధ్యక్షులు వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీడీ కార్మికులకు ఈపీఎఫ్ ద్వారా కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని ఈఎస్ఐ హాస్పిటల్ అన్ని జిల్లాలలో నిర్మించాలని ప్యాకర్లు షేకర్లకు మాత్రమే ఈఎస్ఐ సౌకర్యం ఉందని కానీ జిల్లాలో అందుబాటులో లేదని ఎలావెళ్ళాలో ఎవరిని సంప్రదించాలో తెలియదని వర్ది బీడీ లేకుండా అందరు కార్మికులకు పీఫ్ సౌకర్యం కల్పించాలని నెలలో 24 రోజులు పని కల్పించాలని అన్నారు.అనంతరం మే 20 న జరుపతలపెట్టిన దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేయాలని అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 8 గంటల పని విధానం అమలు చేయాలని చట్టాలను కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ఈ నెల 20 న జరిగే దేశ వ్యాప్త సార్వాత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సుతారి రాములు ముక్రం కడారి.రాములు అజ్జ.వేణు తోట.భిక్షపతి కొక్కుల శాంత కేవీ అనసూయ వెన్న మహేష్ అయ్యవారు లక్ష్మన్ ఆది.రంగారెడ్డి బాలాగౌడ్ పార్వతి శాంత పాల్గొన్నారు.

# రుద్రంగి మండల కేంద్రంలో మంత్రుల పర్యటన





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ ఉత్తంకుమార్ పొన్నం ప్రభాకర్ పర్యటన నేపథ్యంలో హెలీ ప్యాడ్ గ్రామ పంచాయితీ ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సు ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ గీతే అధికారులు మండల అధికారులు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**పాల్గొన్న నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ %డ% కాంగ్రెస్ పార్టీ నాయకులు**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గారి ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు జప్తి జాన్కంపల్లి గ్రామానికి చెందిన చిన్నన్న లక్ష్మికి 60,000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును వారి ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మండల %డ% గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్





ఎల్లారెడ్డి నియోజకవర్గం ఈరోజు తాడ్వాయి మండలం ఎర్రపహడ్ గ్రామం నందు 10 లక్షల నిధులు మంజురు చేసి సీసీ రోడ్డు నిర్మాణ పనులలకు భూమి పూజ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఎర్రపహడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులకు మరియు గ్రామస్థుల కోరిక మేరకు ఎర్రపహడ్ గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు వచ్చే రోజుల్లో ఎర్రపహడ్ గ్రామానికి మరిన్ని నిధులు మంజురు చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.

# మళ్ళాయిపల్లి గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభం

**పాల్గొన్న ఎల్లారెడ్డి మార్కెట్ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి . ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నూతన దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండలం లోని మల్లాయిపల్లి గ్రామానికి చెందిన కుర్మ శివయ్య కుమారుడు మహేందర్ వివాహం స్థానిక వి కె వి ఫంక్షన్ హాల్లో జరుగగా నూతన దంపతులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్ నీలగిరి వార్త ( మే 15):
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. సరూర్నగర్ చెందిన రాంప్రసాద్ (60,000/), కొత్తపేటకు చెందిన బి సుజాత ( 32,500), చంపాపేటకు చెందిన ఎండి పాషా (52,500/), బి.యన్.రెడ్డి నగర్ చెందిన తోట అక్షయ (60,000), చంపాపేటకు చెందిన బచ్చు నరసింహ (60,000), బి.ఎన్.రెడ్డి నగర్ కు చెందిన కరెపోతుల రాము (60,000)- లకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్,, డివిజన్ అధ్యక్షులు మకుటుంబ సదాశివుడు, లింగాల కిషోర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , గణేష్ నాయక్ , నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డేరంగ్ల కృష్ణ, నోముల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న లూప్‌ను పరిశీలించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 15):
సాగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన లూప్ ను టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ సుజాత నాయక్ గురువారం సాయంత్రం పరిశీలించారు. వారం పది రోజుల్లో లూప్ అందుబాటులోకి వస్తుందని, ఎల్బీనగర్ నుంచి వచ్చే వాహనం దారులు కర్మన్ ఘాట్, చంపాపేట్ వైపు వెళ్లే వెళ్లేందుకు సులభతరం కానుందని పేర్కొన్నారు. ఫ్లైఓవర్లు అందుబాటులోకి రావటంతో ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తప్పనున్నాయని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, నియోజకవర్గంలో ఇలాంటి పెండింగ్ పనులను పూర్తిచేసి ఇబ్బందులను వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ప్రధాన చౌరస్తాలలో ట్రాఫిక్ చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం అభివృద్ధి



పనులు చేపడుతుందని వివరించారు. జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్ జిహెచ్ఎంసి నుంచి ప్రత్యేక నిధులు తీసుకువస్తున్నారని, ఇలాంటి పెండింగ్లో ఉన్న ఫ్లైఓవర్ల పనులు పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నగరాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

## అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆర్ సి గౌడ్



తాండూరు / మే 15 :
అకాలంగా మృతి చెందిన మాసంపల్లి ఆశమ్మ అంతక్రియలకు తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మాసంపల్లి ఆశమ్మ ఆకాలంగ మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ అంత క్రియలకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆశమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ. 5000 వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు,యువ నాయకులు ,ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పి ఏ సి చైర్మన్



శేరిలింగంపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 43 మంది లబ్ధిదారులకు ద్వారా మంజూరైన రూ.20,47,000/-ఇరవై లక్షల నలబై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధిం చిన చెక్కులను గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ .
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.
పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,నాయి నేనీ చంద్రకాంత్ రావు, సాంబశివరావు, మంత్రిప్రగడ సత్యనారాయణ,పోతుల రాజేందర్, %వీణ% ఇబ్రహీం, కావూరి అనిల్, నాగేశ్వర రావు, మోజేశ్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోట నీలిమ జన్మదినోత్సవ వేడుక



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు కోటా నీలిమ జన్మదిన వేడుకలు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలోతెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లిరంగారావు, కానాల శ్యాంసుందర్రావు రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్ గూడ జయరాం,నర్వ రఘు, కాశీభట్ల కేశవశాస్త్రి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సరస్వతి పుష్కరాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మరియు పలువురు ఎమ్మెల్యేలుతో పాల్గొన్న ప్రభు త్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆలయ అర్చకులు మరియు తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు జోడెడ్లుగా ముందుకు సాగుతున్న నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

### ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ మాతమాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గత మూడు రోజులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలను తీర్చడమే పనిగా మూడు రోజులుగా నియోజకవర్గం లోని ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇల్లులను గరీబోళ్లకు అందిం చడమే లక్ష్యంగా పర్యటిస్తున్నారని గొప్ప దర్శనికత ఉన్న నాయకుడూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అని తెలియజేయడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

### పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### మే 20 లోపు లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు సమర్పించాలి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామని అన్నారు బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్క్రూటిని పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్ రావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటు



న్నట్లు సమాచారం అందుతుందని పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు ఈ సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి ఎల్డిఎం మల్లికార్జున్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈడిఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు హజ్ ఒక పవిత్రమైన తీర్థయాత్ర

### హజ్ యాత్రికులకు ఘనంగా వీడ్కోలు పలికిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
సంపూర్ణంగా హజ్ యాత్ర కొనసాగి, ఆ అల్లా దయ అందరి పై ఉండాలని కోరుకుంటున్నాను చైర్మన్ ఆరెకపూడి గాంధీ
చందానగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులను పూలమాలలు నమాజ్ రుమాలతో, శాలవతో సత్కరించి, హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ వారికి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఆ అల్లాహ్ దయతో అందరూ హజ్ యాత్ర సంపూర్ణం చేసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకుంటున్నామని చైర్మన్ గాంధీ తెలియచేసారు.హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం ప్రభుత్వం ప్రతి ఏటా అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించినట్టుగా ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు చేసిందని చైర్మన్ గాంధీ తెలియచేసారు.
సౌదీ అరేబియాలోని పవిత్ర నగరమైన మక్కాను సందర్శించడానికి ప్రపంచంలోని నలుమూలల నుండి వెళతారన్నారని అన్నారు. పవిత్ర నగరమైన మక్కాలోని అల్లాష్ (కాబా) పవిత్ర తీర్థయాత్ర ఇస్లామిక్ క్యాలెండర్ పన్నెండవ-చివరి నెలలో (జిల్-హజ్) జరుగుతుందన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ చంద్ర భావనపై ఆధారపడి ఉంటుందని, అందువల్ల, హజ్ తేదీలు ప్రతి సంవత్సరం భిన్నంగా ఉంటాయన్నారు. విభిన్న సామాజిక ప్రమాణాలు ఉన్నప్పటికీ లక్షలాది మంది ముస్లింలు ఒకే తెల్లటి వస్త్రాన్ని ధరిస్తే, అది యాత్రికులకు సమానత్వం-సంఘీభావాన్ని గుర్తుచేస్తుందని, అందరూ సమానులే అన్న భావనను కలిగిస్తుందన్నారు. కాగా మన రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసింది అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో హజ్ యాత్ర కు వెళ్లే యాత్రికులు అక్తర్, అక్బర్ ఖాన్, ఖలీదు,నమీమ్, షమీ మరియు నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజద్ పాషా,యూసఫ్ పాషా,అలీ భాయ్, ఖలీద్ పాషా, సాజిద్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఎంఎస్సి పట్టా పొందిన అనుపురం అమ్మాయి తెలుగు విద్యార్థి రవళి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
అమెరికాలో పట్ట పొందిన నామాల మోహన్ పద్మ కూతురు రవళి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అనుపురం గ్రామంలో నామాల మోహన్ పద్మ కూతురు నామాల రవళి పై చదువుల గురించి అమెరికా వెళ్లి కష్టపడి చదివి ఎమ్మెస్ డిగ్రీ పట్టా సాధించింది అమెరికాలోని సెంట్ లూయిస్ యూనివర్సిటీలోని రెండు సంవత్సరాల ఎంఎస్సీ కోర్సులో పట్టా పొందింది అమ్మాయి మాట్లాడుతూ వాళ్ళు కష్టపడి నన్ను అమెరికాకు పంపగా వాళ్ల కోరిక మేరకు ఎమ్మెస్సీ పట్టా యూనివర్సిటీ నుంచి సాధించానని ఆనందంగా నామాల రవళి తెలిపారు ఇట్టి ఆనందాన్ని మా అమ్మ నాన్న కుటుంబ సభ్యుల మరియు యొక్క అనుపురం స్నేహితులు గ్రామస్తులతో పాలుపంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం రోజున పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.
- పెండింగ్ కేసులపై అధికారులను ప్రశ్నించి కేసు ఫైళ్లను పరిశీలించారు.
- ప్రతి కేసులో నాణ్యతైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరగాలి, బాధితులకు త్వరగా న్యాయం అందాలి.
- సైబర్ మోసాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి.
- గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పెంచాలని సూచించారు.
- రోడ్డు ప్రమాదాలు జరిగే "బ్లాక్ స్పాట్స్" గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి.
- మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవు.
- ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలి.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, జిల్లా లోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ హెచ్ ఓ లు మరియు సిబ్బంది హాజరయ్యారు.

# రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి

### సీపీఐ మండల కార్యదర్శి సూ దనబోయిన రమేష్



**నాంపల్లి నీలగిరి వార్త మే 15:** సివిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్థులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికోట్టడమే అవుతుంది అని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకుల్లో ఇలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిచలని ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలనిఆయన డిమాండ్ చేశారు.

# మునగాల మండలంలో వివిధ గ్రామాలకు కనిపించని పల్లె వెలుగు బస్సులు

### కలకోవ,జగన్నాధపురం,గ్రామాలకు ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి (పాతకోట్ల నాగరాజు)



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 15**

మునగాల:మండలపరిధిలోని కలకోవ, జగన్నాధపురం ,గ్రామాలకు బస్సుసౌకర్యంకల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు పత్రిక ప్రకటన ద్వారా గురువారం మండలకేంద్రంలో తెలియజేశారు,ఈసందర్భంగా పాతకోట్ల నాగరాజు మాట్లాడుతూ, రెండు గ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యంకల్పించాలని, జగన్నాధపురం, కలకోవ గ్రామాల రైతులు,వృద్ధులు,వికలాంగులు, విద్యార్థినీ విద్యార్థులు, వ్యాపారస్తులు,చాలాతీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, జూన్ నెలలో కాలేజీలు,స్కూల్స్ ఉన్నందున, తక్షణమే స్పందించి గతంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి విన్నవించడం జరిగిందనీ, ఈరెండు గ్రామాలకు కలుపుతూ, బస్సుసౌకర్యంకల్పించాలని,కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి,తక్షణమే కలకోవ, జగన్నాధపురం, గ్రామాలకు ఆర్టీసీసౌకర్యంకల్పించాలని ఈసందర్భంగావారుకోరారు.

# లక్ష పలకల స్తూపంలో భాగస్వామ్యం కండి

### ప్రతి ఒక్కరూ సరస్వతి మాత అనుగ్రహం పొందాలి



**నీలగిరి వార్త, సూర్యాపేట:-** శ్రీ సరస్వతి మాత అనుగ్రహం కొరకు లక్ష పలకల స్తూపం లో భాగస్వామ్యం కావాలనీ పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామం పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామిజి) తెలిపారు. గురువారం శ్రీ కాళేశ్వర సరస్వతి పుష్కరాల లో పాల్గొని మార్గ మధ్యలో సూర్యాపేట లోని శ్రీ వాసవి మాత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా నివాసం లో విడిది చేశారు. ఈ సందర్భంగా భక్తుల నుద్దేశించి స్వామి మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే పుష్కరం ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. ప్రతి ఒక్కరు కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనాలని తెలిపారు.కలియుగం లో నామ స్మరణ ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. శ్రీ విద్యాపీఠం శ్రీ శాలిగ్రామ మఠం ట్రస్ట్ వారిచే తెనాలి బుర్రిపాలెం రోడ్డు లోని నూతనంగా ఏర్పాటు చేయబోయే శ్రీ సరస్వతి దేవాలయం లో లక్ష పలకలతో దేశంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ చక్రంతో కూడిన రాతి పలకలను సరస్వతి స్తూపము నిర్మించి ఈ పలకలు నిక్షిప్తం చేయబడునని తెలిపారు. విద్యా అభివృద్ధికి, వ్యాపార అభివృద్ధికి భక్తులందరూ లక్ష పలకల పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. అంతకుముందు స్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. వచ్చిన భక్తులకు సరస్వతీ పుష్కరాల నుండి తెచ్చిన జలమును భక్తుల శిరస్సుపై చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు ఈగ దయాకర్ గుప్తా,విజయ లక్ష్మి దంపతులు భక్తులు మిర్యాల శివకుమార్, గోపారపు రాజు, బోనగిరి విజయకుమార్, బెలిదే అంజయ్య, బొల్లం రమేష్ ,కలకోటి నరసయ్య,గుండా శ్రీనివాసు, తేడ్ల ప్రభాకర్,సత్తయ్య, మిర్యాల కవిత,తెడ్ల పల్లవి, ఇమ్మడి పద్మ, హనుమాండ్ల పుష్ప, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బిఆర్ఎస్ ధర్నా

**- తప్పులతడకగా నడిచిన సర్వే.**

**పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ.**

**- ఇందిరమ్మ కమిటీనుండి గ్రామశాఖఅధ్యక్షుని తప్పించాలి.**

**బిఆర్ఎస్ పార్టీమునగాల టౌన్ అధ్యక్షులు ఉడుం కృష్ణ.**

**- తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, కు వినతి పత్రం అందజేసిన**

**బి.ఆర్.ఎస్.పార్టీ మునగాల గ్రామశాఖ**

**మునగాల ప్రతినిధి పాతకోట్ల నాగరాజు నీలగిరివార్త: మే 15**



మునగాల:మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అన్యాయం జరిగిందని అర్హులైన వారికి కాకుండా పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మునగాల మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఆర్.ఎస్.పార్టీజిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కందికొండ సత్యనారాయణ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేసిన సర్వే తప్పులతడకగా ఉందనీ వెంటనే అధికారులు స్పందించి అర్హులైన వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,కు వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ శాఖఅధ్యక్షులు ఉడుం కృష్ణ మాట్లాడుతూ, ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉండడం వలన పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని వెంటనే ఇందిరమ్మ కమిటీ నుండి గ్రామ శాఖ అధ్యక్షుడిని తప్పించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు అందేలా మరొకసారి సర్వే నిర్వహించాలని అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీజిల్లానాయకులు పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, గ్రామశాఖఅధ్యక్షులు ఉడుం కృష్ణ పార్టీ సీనియర్ నాయకులు ఎల్పి రామయ్య ,రాజేష్, నల్లపాటి నాగరాజు, బీసీసంఘంనాయకులు వల్లోజు వసంత కుమార్, గడ్డం లింగయ్య, కుందూరు అప్పారావు, జ్ఞాన సుందర్, నారగాని వెంకన్న, వేట శివాజీ, చిరంజీవి, రాజేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**దేవరకొండ డిండి నేరేడుగోమ్ము చందంపేట**

**పురుగుమందుల విత్తనాల డీలర్లతో సమావేశం**

**రైతులకు తప్పనిసరి రసీదులు ఇవ్వాలి**

**ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ అమ్మితే**

**చర్యలు తప్ప**

**దేవరకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలక్ష్మి**




**దేవరకొండ నీలగిరి వార్త**

రానున్న వర్షాకాలం దుష్ట పురుగుమందుల విత్తనాల డీలర్లు చట్టాలను అనుసరించి వ్యాపారాలను నిర్వహించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలక్ష్మి అన్నారు. డిండి దేవరకొండ



నేరేడు గోమ్ము మండలాల ఎరువుల పురుగుమందుల విత్తన డీలర్లతో గురువారం కొండ భీమనపల్లి రైతు వేదికలో ఏ డి ఏ శ్రీ లక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీలక్ష్మి డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విత్తన పురుగుమందుల ఎరువుల చట్టాలను అనుసరించి వ్యాపారాలను నిర్వహించుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలో అమ్మరాదని సూచించారు. ఎరువులు అమ్మేటప్పుడు విధిగా రైతులు ఆధార్ కార్డు పై ఈ పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాలని సూచించారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఏవోలు, ఏ ఏ వోలు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘాజీ నగర్ కంకర మిల్లు పై బహిరంగ విచారణ

**దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నాం అంటున్న**

**ఇస్లాం పురా ప్రజలు**

**బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు దెబ్బతింటున్నాయి**

**రోడ్లు పర్యావరణం దెబ్బతింటుంది**

**ఘాజీ నగర్ గ్రామ వ్యవసాయ భూములు**

**పంటలకు నోచుకోకపోవడం జరుగుతుంది**

**అభ్యంతరలను స్వీకరించిన అధికారులు**





**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజలకు ప్రాణాలకు ఆటంకం వాటిల్లుతుందన్న ఆరోపణలపై గురువారం దేవరకొండ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అధ్యక్షతన మైనింగ్ పర్యావరణ రెవిన్యూ ఇతర శాఖ అధికారులతో ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ ఘాజీ నగర్ పరిధిలోగల రామావత్ శ్యామల రోడ్డు మెటీరియల్ కంకర మిల్లు తో సమీప ప్రాంతంలోని ఇండ్లలో పేలుడు శబ్దాలకు గృహాలు ధ్వంసం అవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించి ఉన్నత అధికారులకు పంపించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ, ఘాజీ నగర్ గ్రామ ప్రజలు ఇస్లంపుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబం

**మహబూబాద్ ఎమ్మెల్యే, సూర్యాపేట నియోజకవర్గ**

**పిసిసి పరిశీలకులు మురళి నాయక్**

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**కొప్పుల వేణారెడ్డి**

**డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



**నీలగిరి వార్త, సూర్యాపేట:-** కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని మహబూబాద్ ఎమ్మెల్యే, సూర్యాపేట నియోజకవర్గ పిసిసి పరిశీలకులు మురళి నాయక్ అన్నారు.గురువారం డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన సూర్యాపేట, చివ్వేంల మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరి కుటుంబాల్లో పేరు ప్రఖ్యాతలుగాంచిన నాయకులు దామోదర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కోసమే అధిష్టానం ఈ సమావేశం నిర్వహించాలని ఆదేశాలిచ్చారని అన్నారు. మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీలో నిలబడాలని అనుకునే కార్యకర్తలు అప్లికేషన్ ఫారం పూర్తి చేసి అందజేయాలన్నారు.నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని నిలబడ్డ కార్యకర్తలకు అధిష్టానం పదవులు ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికె విస్తృత స్థాయి సమావేశం నిర్వహించామన్నారు.1984 నుండి రాజకీయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉన్నారని వారి గురించి మాట్లాడే స్థాయి నాది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ అమరరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి






### జిల్లా ఏఐటీయూసీ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:** కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఏఐటీయూసీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్.దశరథ్ హాజరు కాగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.బాలరాజ్ జిల్లా కార్యదర్శి పి.బాలరాజ్ అధ్యక్షతన ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 20 న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనం ఇవ్వాలని అసంఘటిత రంగ కార్మికులను ప్రభుత్వం థర్డ్ సెక్షన్ గా కార్మికులు గుర్తించాలని సివిల్ సప్లై హమాలి ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు మున్సిపల్ కార్మికులకు ఇతర హమాలి కార్మికులకు మధ్యాహ్న భోజనం ఆశ అంగన్వాడి కార్మికులకు కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని చాలీచాలని వేతనాలతో కాలం గడుస్తున్నారని నిత్యం ప్రజలకు సేవలు అందించే కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వము ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టుబడి పెట్టి కార్మికులకు పని గంటలు పెంచడం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేని యెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా 20 తారీఖున సార్వత్రిక సమ్మెను వ్యాపారస్తులు ప్రజలు మేధావులు చిరు వ్యాపారులు విద్యావంతులు న్యాయవాదులు విద్యార్థి సంఘం నాయకులు మద్దతు ఇవ్వాలని కౌన్సిల్ సమావేశంలో కామారెడ్డి జిల్లా ప్రజలను వ్యాపారస్తులను షాపింగ్ మాల్స్ బట్టల షాపులను కిరాణా షాప్ లను ఇతర వ్యాపారస్తులకు ఆయిల్ మిల్స్ ను చిరు వ్యాపారులను విజ్ఞప్తి చేయడం జరిగింది అనంతరం కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ. ఎల్. దశరథ్ ఏఐటీయూసీ అధ్యక్షులు కార్యదర్శి పి. బాలరాజు, కే. బాలరాజ్ మరియు కౌన్సిల్ సభ్యులు కే.శ్రీనివాస్, జె.ప్రవీణ్ ఎండి రఫీక్, టి. శ్రీకాంత్, బీరయ్య నరసింహులు కే సాయిలు లక్ష్మీనరసింలు సంతోష్ డి రాజు డి నరసింహులు ఎం లక్ష్మణ్ నర్సింగరావు ఈ కార్యక్రం ఈ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# భర్త హత్య కేసులో భార్య, ప్రియుడు అరెస్ట్

### వివరాలను వెల్లడించిన డీఎస్పీ శివరాం రెడ్డి



**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, మే 15:** ప్రియుడుతో కలిసి...భర్తను హత్య చేసిన కేసులో...భార్యను, ఆమె ప్రియుడిని గట్టుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గట్టుప్పల్ పీఎస్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి హత్య కేసు వివరాలను వెల్లడించారు. గట్టుప్పల్ మండలం వెల్మ కన్నె గ్రామంలో మల్లేష్, హేమలత దంపతులు నివాసం ఉంటున్నారు. గడచిన మూడేళ్లుగా హేమలత భర్తకు సన్నిహితంగా ఉండటం లేదు. దీంతో మల్లేష్ ఆమెను నిలదీసి నిఘా ఉంచాడు. దీంతో తమ అక్రమ సంబంధానికి మల్లేష్ అడ్డుగా ఉన్నాడని భావించిన హేమలత ఆమె ప్రియుడు నవీన్ కలిసి మల్లేష్ ను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో ఈ నెల 10న మల్లేష్ ఇంటికి టైల్స్ పెట్టేందుకు వచ్చినటువంటి రేవెల్లి నవీన్ ముందస్తు ప్లాన్ ప్రకారం మల్లేష్ తో కలిసి గ్రామంలో మద్యం సేవించారు. మల్లేష్ మద్యం మత్తులో ఉండగా... బైక్ పై మల్లేష్ ను ఇంటికి తీసుకొచ్చాడు. స్పృహ కోల్పోయిన దశలో ఉన్న మల్లేష్ నోరు, ముక్కును టవల్ తో గట్టిగా అదిమి పట్టి శ్వాస ఆడకుండా చేశారు. ఈ దారుణం నుంచి బయటపడేందుకు మల్లేష్ ప్రయత్నించగా భార్య అతని కాళ్లను బలవంతంగా పట్టుకోగా... నవీన్ అతని ఛాతీపై మోకాలు పెట్టి... కుడి చేతితో గొంతును బలంగా నలిపి హత్య చేశారు. ఈ విషయమై మృతుడి తల్లి వల్లపు వెంకటమ్మ ఫిర్యాదు మేరకు గట్టుప్పల్, మునుగోడు పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా ఈ దారుణ హత్య వెలుగు చూసిందన్నారు. నిందితుల నుంచి రెండు మొబైల్, బైక్, టవల్ ను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు చెప్పారు.
కేసును చేదించిన చండూరు సీఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ ఆర్ అంజయ్య, స్టాఫ్ రమేష్, సుదర్శన్ లను డీఎస్పీతో పాటు జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రజలతో మమేకమైన నాయకుడు శాసనసభ్యులు మదన్మోహన్

### ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ .



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ప్రజలతో మమేకమైన నాయకుడని దానికి నిదర్శనంగా గత మూడు రోజులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారని కొన్ని సందర్భాల్లో తక్షణం సమస్యలు తీరుస్తున్నారని ఈ నాయకునికి ఎల్లారెడ్డి నియోజకవర్గ రుణపడి ఉందని కుడుముల సత్యనారాయణ తెలియజేయడం జరిగింది.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:** చిన్న మల్లారెడ్డి గ్రామం, కామారెడ్డి మండలానికి చెందిన తడకపల్లి శ్రీకాంత్, తండ్రి పేరు మనోహర్, వయసు 32 సంవత్సరాలు, కులం: అవుసుల , వృత్తి మెకానిక్, అనే వ్యక్తి గత కొంతకాలం నుండి కామారెడ్డి పట్టణం, బీడీ వర్కర్స్ కాలనీ నందు నివాసం ఉంటున్నాడు. ఇతనికి 15 సంవత్సరాల కిందట లత అనే ఆమెతో వివాహం జరగగా, ఇద్దరు పిల్లలు సంతానంగా కలిగినారు. గత మూడు నెలల కిందట భార్యాభర్తల మధ్యలో గొడవ కారణంగా, అతని భార్య ఇంట్లో నుండి వెళ్లిపోయి తన పుట్టింటికి వెళ్లిపోయి తిరిగి రాలేదు. అప్పటినుండి శ్రీకాంత్ మద్యానికి బానిసై, భార్య కాపురానికి రావటం లేదని మనస్థాపముతో ఉంటూ, తేదీ 14-5-2025 నాడు మధ్యాహ్నం సమయంలో, జయశంకర్ కాలనీ శివారులో గల ఒక చెట్టుకు నైలాన్ తాడుతూ ఉరివేసుకొని చనిపోయినాడు. ఈ విషయంపై అతని తల్లి అయిన భారతీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# హన్మకొండ కలెక్టర్ చేతుల మీదుగా మైనార్టీ గురుకుల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ నీలగిరి వార్త.** హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రావీణ్య గారు బుధవారం తాను కలెక్టరేట్‌లోని చాంబర్‌లో మైనార్టీ గురుకుల పాఠశాలల అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. హన్మకొండ జిల్లాలో మొత్తం మూడు బాలుర గురుకుల పాఠశాలలు మరియు ఒక బాలికల గురుకుల పాఠశాల ఉన్నాయని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో %ఐవీఓ% మురలీధర్ రెడ్డి, ఆర్ఎల్సీ శ్రీనివాస్ తనుగుల, గురుకుల ప్రిన్సిపాళ్లు సతీష్, నీరజ, శిరీష పాల్గొన్నారు.

## పుష్కర భక్తులకు ప్రతినిత్యం విశేష అన్నదానం

**కాళేశ్వర ఆర్యవైశ్య సత్రం ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో ఈనెల 15 నుంచి 26వ తేదీ వరకు వైభవంగా సరస్వతి పుష్కరాలు జరగనున్నందున భక్తులకు ప్రతిరోజు విశేష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కాళేశ్వరంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య నిత్యాన్నసత్రం ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు వెల్లడించారు. ఈమేరకు వరంగల్ రామన్నపేటలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ బాబు మాట్లాడుతూ 12 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యంత వైభవంగా నిర్వహించే పుష్కరాలకు లక్షలాది మంది ఆర్యవైశ్యులు హాజరై పుష్కర స్నానం చేసి స్వామివారి సేవలో తరిస్తారన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కుటుంబ సభ్యులతో హాజరయ్యే ఆర్యవైశ్యుల కోసం ప్రతి నిత్యం తమ ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో విశేష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పుష్కరాలకు హాజరయ్యే భక్తులంతా సద్వినియోగం చేసుకొని వాసవిమాత, సరస్వతీ మాత అనుగ్రహం పొందాలని మహేష్ బాబు కోరారు. ఈ సమావేశంలో సత్రం అధ్యక్షులు సోమ రామయ్య, ఉపాధ్యక్షులు గోరంటల యాదగిరి, యిరుకుళ్ళ రమేష్, ఐతా గోపీనాథ్, గుముడవెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులను పట్టుకోవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం పాత్ర కీలకం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకోవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకంగా పనిచేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీమోడల్ ప్రింగర్ ప్రింట్ ఐడెంటీఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకోని వ్రేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాదముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుంది. ఇందుకొసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిడి పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించడంలో అధికారులు, సిబ్బంది నిష్ణాతులు కావాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమినరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజ్‌కుమార్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**ఎల్ ఆర్ ఎస్ గడువు పెంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.**

**టౌన్ ప్లానింగ్ అధికారుల తో సమీక్ష.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు:నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు, ఎల్ ఆర్ ఎస్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల సౌకర్యార్థం అనధికార ప్లాట్లు, లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం 25% రీబెట్ తో ఈ నెల 31 వరకు గడువును పోడగించిందని, ఈ సువర్ణ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవానెలా ప్రోత్సహించాలని అధికారులను సూచించారు. ఇప్పటివరకు 30,500 దరఖాస్తులు స్వీకరించడం ద్వారా రూ.130.50 కోట్ల ఆదాయం బల్దియా కు సమకూరుందని, రెగ్యులేషన్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు త్వరితంగా ప్రొసీడింగ్స్ అందజేయాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అనధికారిక లేఅవుట్లు వెలియకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఏసీపీలు రజిత ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో డీసిల్టేషన్ ప్రక్రియ చేపట్టండి



**నగర మేయర్ గుండు సుధారాణి**

**శానిటేషన్ ఆధికారులతో సమావేశం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సానిటేషన్ అధికారులు సమన్వయంతో డీసిల్టేషన్ ప్రక్రియ చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.

గురువారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ చాంబర్ లో సానిటేషన్ ఆధికారులతో పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత నాలల డీసిల్టేషన్ ప్రక్రియపై ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని ముంపు నివారణ నిమిత్తం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శానిటేషన్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో సుమారు 350 అంతర్గత డ్రైన్ లలో పూడిక తీత చేపట్టాలని, తీసిన మట్టి ఎప్పటికపుడు రోడ్డుపై కుప్పలుగా ఉంచకుండా తరలించాలని సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఇంజినీరింగ్ అధికారులను సమన్వయం చేసుకొంటూ పెద్ద ఎత్తునమిషనరీఉపయోగించి ప్రధాన నాలల పూడికతీత కూడా వేగవంతంగాపూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నివారణ నిమిత్తం అవసరమగు ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి.ఎం.హెచ్.ఓ. డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఎం.హెచ్.ఓ డా. రాజేష్ ఏ శానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ జగ్గారెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన గుణపాఠం చెప్తాం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈటల రాజేందర్ మీద మరి ఒకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం, జగ్గారెడ్డి నిన్ను బయట తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికుడు. అందాల పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం పేద ప్రజల పొట్టగొడుతూ వారి చిరు వ్యాపార వ్యాపార సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతాం -ఎర్రబెల్లి ప్రదీప్ రావు .నేడు ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనేటోడు పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు, జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా %ూజజ% పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా, అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు.. ఖబర్దార్ జగ్గారెడ్డి. దేశమంతా యుద్ధ వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణులకు కోసం ఏర్పాట్లు చేస్తున్నది, కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది ఈ కాంగ్రెస్ పార్టీ, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు, మరియు స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గంలో పట్టించుకోకుండా మంత్రి పదవిని, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు , మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు ,ఆరూరి రమేష్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్ , మంద ఐలయ్య , నరహరి వేణుగోపాల్ రెడ్డి , వంగాల సమ్మిరెడ్డి ,కాలి ప్రసాద్ , కుసుమ సతీష్ , వన్నాల వెంకటరమణ రత్నం సతీష్ షా , మల్లాడి తిరుపతి రెడ్డి , అల్లం నాగరాజు , తాబేటి వెంకట్ గౌడ్ తదితర బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలు మొదలాయే సర్కారు ఏర్పాట్లు అదిరే



**దేవాదాయ శాఖ మంత్రి సురేఖ, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ఘనంగా ఏర్పాట్లు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు మొదలయ్యాయి.12 ఏండ్ల తర్వాత జరుగతున్న పుష్కరాలకు తెలంగాణ కాంగ్రెస్ సర్కారు ఘనంగా ఏర్పాట్లు చేసింది. 35 కోట్ల రూపాయాలు ఖర్చుచేసి ప్రయాగ్‌రాజ్ తరహాలో ఇక్కడకూడా భక్తులకు అన్ని వసతులు కల్పించింది.ఆర్టీసీ బస్సుల కోసం సరస్వతి పుష్కరఘాట్‌కు 2 కిలోమీటర్ల దూరంలో టెంపరరీ బస్ స్టేషన్ నిర్మించింది. ఇక్కడి నుంచి భక్తులు నడిచి వెళ్లే అవసరం లేకుండా 30 ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేసి.. ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్ ఫెసిలిటీ కల్పించింది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రైవేట్ వెహికల్స్ కోసం 8 పార్కింగ్ ప్లేస్‌లు ఏర్పాటు చేశారు. పార్కింగ్ కోసమే సుమారు 200 ఎకరాలు కేటాయిం చింది. పార్కింగ్ ప్లేస్‌లలో చలువ పందిళ్లు, తాగునీరు, టెంపరరీ టాయిలెట్స్ ఏర్పాటు చేసింది. త్రివేణి సంగమం దగ్గరలో ఉన్న ఘాట్ ను వెడల్పు చేసింది. ఇక్కడ అధునాతన సౌకర్యాలతో నూతన ఘాట్ ను నిర్మించింది.దానికి సరస్వతి ఘాట్ అని పేరు పెట్టింది. ఈ ఘాట్కు వెళ్లేందుకు మెయిన్ ఘాట్ నుంచి, కాళేశ్వరం ప్రధాన రహదారి నుంచి 2 రూట్లలో కొత్తగా డబుల్ రోడ్డు వేశారు.

రోడ్డు వెంబడి పోల్స్ వేసి, లైట్లు అమర్చింది.పుష్కరాల సందర్భంగా 24 గంటలపాటు కరెంట్ సప్లై ఉండేలా రూ.2 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించింది.కాళేశ్వరం గ్రామంలో అదనంగా 10 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించింది.సరస్వతి పుష్కర ఘాట్ వద్ద సరస్వతి విగ్రహం పైన, పక్కన ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సినిమా స్టైల్‌లో దేవాలయం సెట్ వేశారు. దాదాపు ఎకరం భూమిలో ఈ సెట్‌ను రూపొందించారు. భక్తులను ఆకట్టుకునేలా దీన్ని తీర్చిదిద్దింది.భక్తుల వసతి కోసం టెంపుల్ వద్ద 100 రూముల వసతి గృహం, డార్మేటరీ అందుబాటులోకి తీసుకొచ్చింది.సరస్వతి ఘాట్ వద్ద 100 గదులతో టెంట్ సిటీని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏసీ, కూలర్ల సౌకర్యం కల్పించింది. భక్తుల స్నానాల కోసం షవర్లు, బట్టలు మార్చుకొనే గదులు ఏర్పాటు చేసింది.

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద లడ్డు, పులిహొర ప్రసాదాలు అందుబాటులో ఉంచింది.

భక్తులకు ఉచిత అన్నదానం, ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తున్నది. కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద పుష్కరాలు జరిగే 12 రోజులు కాశీ నుంచి వచ్చే పురోహితులు ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నది. గంగా హారతి తరహాలో పుష్కర ఘాట్ వద్ద ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రతిరోజూ ఈ హారతి కార్యక్రమం కొనసాగనున్నది.

దేవాలయం వద్ద 12 రోజులపాటు హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. దేవస్థానం, పుష్కర ఘాట్ లు, బస్టాండ్, పార్కింగ్ స్థలాల వద్ద 24 గంటలు డాక్టర్లు , మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంటారు. గోదావరి నదిలో భక్తులకు ప్రమాదం జరగకుండా 50 మంది గజ ఈతగాళ్లు నాటు పడవలతో పహారా కాసేలా ఏర్పాట్లు చేసింది.సరస్వతి పుష్కర ఏర్పాట్లను గౌరవ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు తొలిరోజు పుష్కర స్నానం చేసి, స్వామివారి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించనున్నారు.

తెలంగాణ కాంగ్రెస్ స%ఖ%ర్కారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి పుష్కరాలు కావడంతో ఎక్కడా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూస్తున్నారు.

## రేపు సంకటహరచతుర్థి స్వామివారికి మామిడి పండ్ల రసంతో అభిషేకం

## చూతఫలరసాభిషేకం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు.5 గంటలకు దుర్వా, లాజా హెూమం జరుపబడుతుంది. సాయంత్రం 6 గంటలకు మామిడిపండ్ల రసంతో స్వామివారికి అభిషేకం చేయడం జరుగుతుంది.కావున భక్తులు తమ యధాశక్తిగా మామిడిపండ్ల రసం,మామిడి పండ్లు తమ యధాశక్తిగా కొబ్బరికాయ పూలు తీసుకొని వచ్చి దేవాలయంలో అందించగలరు.అనంతరం పుర వీధుల్లో ఉత్సవ విగ్రహముల ఊరేగింపు ,అర్చన, హారతి, తీర్థప్రసాద వితరణ, మహా అన్నదానము జరుపబడుతుంది.స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోట నీలిమ జన్మదినోత్సవ వేడుక



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు కోటా నీలిమ జన్మదిన వేడుకలు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలోతెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లిరంగారావు, కా నాల శ్యాంసుందర్రావు రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, సహా య కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్ గూడ జయరాం,నర్వ రఘు, కాశీభట్ల కేశవశాస్త్రి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు జోడెడ్లుగా ముందుకు సాగుతున్న నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

**ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ఎల్లారెడ్డి ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ మాతమాల ప్రశాంత్ గౌడ్ మా ట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గత మూడు రోజు లుగా నియోజకవర్గంలో విస్తృతం గా పర్యటిస్తూ ప్రజా సమస్యలను తీర్చడమే పనిగా మూడు రోజు లుగా నియోజకవర్గం లోని ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇల్లులను గరీబోళ్లకు అందిం చడమే లక్ష్యం గా పర్యటిస్తున్నారని గొప్ప దర్శని కత ఉన్న నాయకుడూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అని తెలియజేయడం జరిగింది.

## అమెరికాలో ఎంఎస్సి పట్టా పొందిన అనుపురం అమ్మాయి తెలుగు విద్యార్థి రవళి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అమెరికాలో పట్ట పొందిన నామాల మోహన్ పద్మ కూతురు రవళి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అనుపురం గ్రామంలో నామాల మోహన్ పద్మ కూతురు నామాల రవళి పై చదువుల గురించి అమెరికా వెళ్లి కష్టపడి చదివి ఎమ్మెస్ డిగ్రీ పట్టా సాధిం చింది అమెరికాలోని సెంట్ లూయిస్ యూనివర్సిటీలోని రెండు సం వత్సరాల ఎంఎస్సీ కోర్సులో పట్టా పొందింది అమ్మాయి మాట్లాడు తూ వాళ్ళు కష్టపడి నన్ను అమెరికాకు పంపగా వాళ్ల కోరిక మేరకు ఎమ్మెస్సీ పట్టా యూనివర్సిటీ నుంచి సాధించానని ఆనందంగా నామాల రవళి తెలిపారు ఇట్టి ఆనందాన్ని మా అమ్మ నాన్న కుటుంబ సభ్యుల మరియు యొక్క అనుపురం స్నేహితులు గ్రామస్తులతో పాలుపంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.